keratam.in www.digital.keratam.in

# కెరటం

డిజిటల్ విప్లవం

శుక్రవారం, 18 నవంబర్ 2022 పేజీలు : 08




## నేడు రాజ్యసభ సభ్యులకు

# అభినందన సభ

### సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర, ఎమ్మెల్సీ, టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతామధుసూదన్

**ఖమ్మం, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులుగా ఎన్నికై మొట్టమొదటి సారిగా నేడు సత్తుపల్లి నియోజకవర్గానికి విచ్చేయుచున్న రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి, వద్దిరాజు రవిచంద్రకి అడుగడుగున సత్తుపల్లి నియోజక వర్గంలో భారీ జన సందోహంతో, మోటార్ సైకిల్ ర్యాలీలతో ఘన స్వాగతం పలికి, సత్తుపల్లిలో ఏర్పాటుచేసిన అభినందన సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, ఎమ్మెల్సీ, టీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ కోరారు. ఖమ్మం జిల్లాకు రెండు రాజ్యసభ సభ్యులను అవకాశం కల్పించి ఖమ్మం జిల్లా పై అభిమానాన్ని చాటుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కి జిల్లా వాసులుగా కృతజ్ఞత తెలపాలని ఎమ్మెల్యే సండ్ర, ఎమ్మెల్సీ తాతా మధు పిలుపు నిచ్చారు. సత్తుపల్లిలోని స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారిద్దరూ మాట్లాడారు. ఈ సందర్భంగా నేడు జరుగనున్న కార్యక్రమ వివరాలను వివరించారు...2లో



## పేదింటి ఆడబిడ్డ వివాహానికి

# ఎంపీ వద్దిరాజు సాయం

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

తండ్రి లేని నిరుపేద ఆడబిడ్డ పెళ్లి ఖర్చులకు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పెద్ద మనసుతో సాయం అందించారు. నగరంలోని పాండురంగాపురం కు చెందిన గుడిమళ్ల మానస భర్త రెండేళ్ల క్రితం చనిపోయాడు. దీంతో ఆమె కూలీ పనులకు వెళ్తూ జీవనం సాగిస్తుంది. ఆమె సంతానమైన ఇద్దరు ఆడపిల్లలకు పెళ్లి చేయడం ఆర్థికంగా భారంగా మారింది. పెద్ద బిడ్డ పెళ్లికి చేసిన అప్పు తీరకముందే.. చిన్న కూతురు కూడా పెళ్లీడుకు వచ్చింది. ఆమె పేదరికాన్ని, కుటుంబ పరిస్థితి గురించి.. బంధువులు రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర దృష్టికి తీసుకెళ్లారు. ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కోరారు. అందుకు స్పందించిన ఆయన రూ. 40 వేలను పెళ్లి ఖర్చులకు సాయం క్రింద ప్రకటించారు. ఆ మొత్తాన్ని ఎంపీ తనయుడు వద్దిరాజు నిఖిల్ గురువారం బాధితురాలికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు ఆలేటి వెంకటప్పయ్య, సభ్యులు శ్రీనివాస్, సాయి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.









## నేడు రాజ్యసభ సభ్యులు పార్థసారథిరెడ్డి, వద్దిరాజుకు

# అభినందన సభ

## విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, ఎమ్మెల్సీ తాతామధు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

నేడు(18వతేదీ) శుక్రవారం రాజ్యసభ సభ్యులుగా ఎన్నికై మొట్ట మొదటిసారిగా సత్తుపల్లి నియోజకవర్గానికి విచ్చేయుచున్న రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి, వద్దిరాజు రవిచంద్రకి అడుగడుగున సత్తుపల్లి నియోజకవర్గంలో భారీ జన సందోహంతో, మోటార్ సైకిల్ ర్యాలీలతో ఘన స్వాగతం పలికి, సత్తుపల్లిలో ఏర్పాటుచేసిన అభినందన సభను విజయవంతం చేయాలని, ఖమ్మం జిల్లాకు రెండు రాజ్యసభ సభ్యులను అవకాశం కల్పించి ఖమ్మం జిల్లా పై అభిమానాన్ని చాటుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కి జిల్లా వాసులుగా కృతజ్ఞత తెలపాలని సత్తుపల్లిలోని స్థానిక క్యాంప్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. కార్యక్రమం మధ్యాహ్నం 1 గంటకు తల్లాడ మండలంలోని నారాయణపురం గ్రామంలోని జీఎన్ఆర్ గార్డెన్స్ వద్ద వారికి ఘన స్వాగతం పలకడం, అనంతరం తల్లాడ రింగ్ సెంటర్ వరకు రోడ్ షో నిర్వహించి సభ జరుగుతుందని, అనంతరం 2 గంటలకు కల్లూరు మండల శివారు వద్ద ఘన స్వాగతం పలికి, కల్లూరు సెంటర్ వరకు రోడ్ షో నిర్వహించి సభ జరుగుతుందని అన్నారు. అదేవిధంగా 3 గంటలకు పెనుబల్లి మండల శివారు వద్ద ఘన స్వాగతం పలికి వియం బంజర వరకు రోడ్ షో నిర్వహించి రింగ్ సెటర్ వద్ద సభ, అనంతరం భారీ మోటార్ సైకిల్ ర్యాలీతో సత్తుపల్లికి విచ్చేస్తారని, సత్తుపల్లి పట్టణ శివారులో ఘన స్వాగతం పలకగా పట్టణంలో పాత సెంటర్ మీదుగా ర్యాలీ నిర్వహించి జేవిఆర్ కళాశాల ఆవరణంలో సాయంత్రం 4 గంటలకు అభినందన సభ నిర్వహిస్తున్నట్లు, సభ ప్రాంగణంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థల చైర్మన్ కళాకారుడు సాయి చాంద్ గారితో ధూమ్ ధాం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తెలిపారు. నియోజకవర్గంలోని నాయకత్వం రాజ్యసభ సభ్యులకు భారీ ఘన స్వాగతం పలకాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పిలుపునిచ్చారు. అనంతరం 19వ తేదీ శనివారం నాడు రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి సాయిస్ఫూర్తి కళాశాలలో భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలామ్ విగ్రహావిష్కరణ, అనంతరం సత్తుపల్లిలోని పాత సెంటర్ ప్రభుత్వ యు.పి.ఎస్ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహ ఆవిష్కరణ చేస్తున్నట్లు తెలిపారు. స్థానిక ప్రాంతవాసి రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డికి వేంసూరు మండల ప్రజలు పార్టీలకు అతీతంగా వేంసూరు మండలం మర్లపాడు గ్రామం వద్ద ఘన స్వాగతం పలికి భారీ ర్యాలీతో స్వగ్రామమైన కందుకూరు గ్రామానికి స్వాగతం పలుకుతున్నట్లు, గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకొని పల్లె దవాఖాన ను ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తెలిపారు.



**పార్టీ ప్రతి కార్యకర్త కదిలి రావాలి..ఎమ్మెల్సీ తాత మధు**

ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో మరో ముందడుగు వేసే ధోరణిలో జిల్లాకు రెండు రాజ్యసభ సభ్యులను అవకాశం కల్పించడం ముఖ్యంగా సత్తుపల్లి నియోజకవర్గానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త బండి పార్థసారధి రెడ్డికి రాజ్యసభన సభ్యునిగా అవకాశం కల్పించడం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్‌కి కృతజ్ఞత తెలుపుతూ మరియు మొట్టమొదటిసారిగా సత్తుపల్లి నియోజకవర్గానికి విచ్చేస్తున్న రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డికి వద్దిరాజు రవిచంద్రకి స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన అభినందన సభా కార్యక్రమంలో ప్రతి ఒక్క టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త పాల్గొనాలని మీడియా సమావేశంలో జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధు అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజా ప్రతినిధులు అందరూ ఐక్యతగా కలిసి పని చేయుటకు సత్తుపల్లిలో నిర్వహించు అభినందన, కృతజ్ఞత సభ వేదికగా నిలుస్తుంది అన్నారు. అనంతరం జిల్లా యువజన విభాగం అధ్యక్షులు చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ రాజ్యసభ సభ్యుల అభినందన ముఖ్యమంత్రి కేసీఆర్ కృతజ్ఞత సభ యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. అనంతరం అభినందన కృతజ్ఞత సభ నిర్వహించుటకు ఏర్పాటు చేసిన జేవియర్ కళాశాల ఆవరణలోని సభ స్థలంలో ఏర్పాట్లను పరిశీలించారు. మీడియా సమావేశంలో రైతుబంధు అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వర రావు, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఖమర్, సత్తుపల్లి డిసిసిబి డైరెక్టర్ చల్లగుల్ల కృష్ణయ్య, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ఆత్మ కమిటీ చైర్మన్ శీలపురెడ్డి హరికృష్ణ రెడ, సత్తుపల్లి ఎంపిపి దొడ్డ హైమవతి శంకరరావ, జడ్పిటిసి కూసంపుడి రామారావు, కార్పొరేటర్ కామర్తపు మురళి సత్తుపల్లి టౌన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు షేక్ రఫీ, సత్తుపల్లి టౌన్ టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లూరి అంకమరాజు, టౌన్ టిఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు వల్లభనేని పవన్, కౌన్సిలర్లు మట్ట ప్రసాద్, చంద్ పాషా, అద్దంకి అనిల్, నాయకులు మమిల్లపల్లి కృష్ణయ్య, అమరవరపు కృష్ణా రావు, వేములపల్లి మధు, షేక్ అబ్దుల్లా, నడ్డి ఆనందరావు, కంటే అప్పరావు తదితులున్నారు.








# పేదల బంధువు 'నామ'

## 300 మంది ఆటోడ్రైవర్లకు ఖాకీ చొక్కాల పంపిణీలో రైతుబంధు సమితి కన్వీనర్ నల్లమల



**ఖమ్మం, నవంబర్ 17, కెరటం న్యూస్**

ఎంపీ నామ నాగేశ్వరరావు అన్ని వర్గాల ఆత్మ బంధువు అని రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఎర్రుపాలెం మండల కేంద్రంలో నామ ముత్తయ్య ట్రస్ట్ నుంచి 200 మంది ఆటో డ్రైవర్లకు నల్లమల పార్టీ జిల్లా నాయకులు, మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ చావా రామకృష్ణ, ఎంపిపి దేవరకొండ శిరీష, సొసైటీ చైర్మన్ మూల్పూరి శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు పంబి సాంబశివరావులతో కలసి ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు పంపిణీ చేశారు. స్థానిక టీఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో గురువారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నల్లమల మాట్లాడుతూ ఎంపీ నామ నిరుపేదలకు ఎల్లవేళలా అండగా ఉంటూ వారి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ప్రత్యేక చొరవ తీసుకుని, గ్రామాలభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర మంత్రి కేటీఆర్ సహకారంతో సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా శ్రమిస్తున్నారని తెలిపారు. తన తండ్రి నామ ముత్తయ్య పేరుతో ఏర్పాటు చేసిన ట్రస్ట్ ద్వారా జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎంతో మందికి ఆర్థిక భరోసా కల్పించారని, ఇంకా మరింత ఉధృతంగా సేవా కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు.ఎంతో మంది పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించి వారు ఉన్నత స్థాయికి ఎదిగేలా కృషి చేశారన్నారు. పలు గ్రామాల్లో మంచినీటి బోర్లు ఏర్పాటుతో పాటు ఉచిత ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేశారన్నారు. ఆటో డ్రైవర్లకు, హమాలీలకు అవసరమైన ఖాకీ చొక్కాలను ప్రత్యేకంగా తయారు చేయించి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వేలాది మందికి అందజేయడం జరిగిందని, జరుగుతుందని తెలిపారు. ఎంపీ నామ లోకసభ పక్షనేతగా తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నిధులు,ప్రాజెక్టులు, విభజన హామీలు సాధన కోసం పార్లమెంట్ లోపల, బయట అలుపెరగని పోరాటం చేస్తున్నారని, అలాంటి నాయకుడు నామకు మనమంతా అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ,మీనవోలు సొసైటీ ఛైర్మన్ కుడుములు మధుసూధన్ రెడ్డి, పార్టీ మధిర నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జి తాళ్లూరి హరీష్ బాబు, సర్పంచ్ లు మొగిలి అప్పారావు, పురుషోత్తమరాజు, జంగా పుల్లారెడ్డి, ఎర్రమల భాస్కరరెడ్డి. వైస్ ఎంపిపి రామకోటయ్య, బాల రాఘవరెడ్డి, ఎంపిటిసిలు షేక్ మస్తాన్ వలీ, సంక్రాంతి కృష్ణారావు, సగ్గుర్తి కిషోర్ బాబు, యూత్ అధ్యక్షులు కొండేపాటి సాంబశివరావు, టౌన్ పార్టీ అధ్యక్షులు చెన్నం రాము, డైరెక్టర్ ఆవులు ముత్తయ్య, మండల కమిటీ సభ్యులు దేవరకొండ రవి, బొర్ర మురళీమోహన్, ఎర్రమల కృష్ణారెడ్డి, బుర్ర నారాయణరావు, వెంకటేశ్వర్లు, బీసీ సెల్ నాయకులు కత్తి నాగేశ్వరరావు, నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, బొర్ర నర్సింహారావు, కాశిబోయిన కాలేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

### ఎంపీల అభినందన సభను సక్సెస్ చేయాలి.. ఎంపీ నామ

**ఖమ్మం, నవంబర్ 17, కెరటం న్యూస్:** టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుక్రవారం నుంచి ఖమ్మం జిల్లాలో పర్యటిస్తారని ఎంపీ నామ క్యాంప్ కార్యాలయం గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ, పార్టీ జిల్లా అధ్యక్షులు తాత మధు, రాజ్యసభ సభ్యులు బండి పార్ధసారధిరెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యతో కలిసి సత్తుపల్లి నియోజక వర్గంలో నామ పర్యటిస్తారు. తల్లాడ,కల్లూరు, పెనుబల్లి తదితర ప్రాంతాల మీదుగా పెద్ద ఎత్తున నిర్వహించే ర్యాలీ, రోడ్ షో ద్వారా సత్తుపల్లి పట్టణానికి చేరుకుంటారు. సాయంత్రం 5 గంటలకు సత్తుపల్లి జేవీఆర్ కాలేజీ గ్రౌండ్ లో బండి పార్ధసారధిరెడ్డికి, రవిచంద్రకు జరిగే అభినందన సభలో నామ పాల్గొంటారు. రాజ్యసభ సభ్యులుగా ఎన్నికై తొలిసారి సత్తుపల్లి నియోజకవర్గానికి వస్తున్న బండి పార్ధసారధిరెడ్డికి, వద్దిరాజు రవిచంద్రకు ఘన స్వాగతం పలికి, అభినందన సభా కార్యక్రమాలను, రోడ్ షోలను విజయవంతం చేయాలని పార్టీ నాయకులకు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులకు ఎంపీ నామ పిలుపునిచ్చారు.

# 22న దివ్యాంగ బాలలకు ప్రత్యేక శిబిరం

**ఖమ్మం, నవంబర్ 17, కెరటం న్యూస్**

దివ్యాంగుల కోసం ఈ నెల 22వ తేదీన నయాబజార్ స్కూల్లో ప్రత్యేక శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఖమ్మం అర్బన్ ఎంఈవో శ్రీనివాస్ పేర్కొన్నారు. తెలంగాణ సమగ్ర శిక్ష, ఆర్టిఫిషియల్ లింబ్ మానుఫాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నవంబర్ 22 న భవిత కేంద్రం, ఖమ్మం రూరల్, నయబజార్ హైస్కూల్ గ్రౌండ్స్ లో దివ్యాంగులకు ఈ ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ శిభిరంలో దివ్యాంగులను వైద్యులు పరీక్షించి, ఉపకరణాలు అవసరమయిన వారిని గుర్తిస్తారని వివరించారు. ఆ తర్వాత త్వరలోనే వారికి ఉచితంగా ఉపకరణాలను అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రఘునాథపాలెం మండలంలోని కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు, అన్ని యాజమాన్యాల పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని ఆదేశించారు. ఈ శిబిరానికి హాజరయ్యే దివ్యాంగులకు మధ్యాహ్న భోజన సదుపాయం ఉంటుందని, వారి వెంట ఎస్కార్ట్ గా వచ్చిన ఒకరికి బస్సు చార్జీలు చెల్లించనున్నట్లు తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు మండలంలోని అర్హులైన దివ్యాంగులు అందరూ ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకునేలా మార్గనిర్దేశం చేసి, దివ్యాంగులైన విద్యార్థులను ఈ శిబిరానికి హాజరయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఏవైనా సందేహాలు ఉంటే ఈ నెంబర్ (నాగ రమేష్ 9553592980)కి ఫోన్ చేయాలని సూచించారు.

**- ఇవి తప్పనిసరి..**

1) ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ
2) ఆదాయ ధ్రువీకరణ పత్రం/రేషన్ కార్డు జిరాక్స్ కాపీ
3) సదరం సర్టిఫికెట్ ( వైకల్యం 40% కన్నా ఎక్కువగా ఉండాలి.)
4) సదరం సర్టిఫికెట్ లేని వారు ప్రభుత్వ వైద్యుని దగ్గర సర్టిఫికెట్ పొంది, దానిపైన మండల విద్యాధికారి/ప్రధానోపాధ్యాయుల ద్వారా ధ్రువీకరించి తీసుకురావాలి.
5) రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు (వైకల్యం ఫొటోలో కనిపించే విధంగా ఉండాలి).
6) 0-18 సం. వయసు గల దివ్యాంగులు అర్హులు.

# విద్యార్థుల్లో సృజనాత్మ శక్తులను పెంపొందించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

## సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క

**చింతకాని, కెరటం న్యూస్**

మానవ వనరులను సద్వినియోగపరచుకొని విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలని సీఎల్పీ నేత, మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క కోరారు. ఆయన చింతకాని ఉన్నత పాఠశాలలో జరిగిన ఎఫ్ఎల్ఎన్ కాంప్లెక్స్ సమావేశంలో మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థుల్లో ఆంగ్ల మాధ్యమం పట్ల అవగాహన కల్పించాలని ఆయన కోరారు. విద్యార్థుల్లో సృజనాత్మ శక్తులను పెంపొందించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన కోరారు. ప్రాథమిక స్థాయిలో ఉపాధ్యాయుల కొరత ఉందని ,దాన్ని అధిగమించటానికి ప్రభుత్వంతో నేరుగా చర్చలు జరుపుతానని ఆయన హామీ ఇచ్చారు. ఉపాధ్యాయ బదిలీలు,ఖాళీలుభర్తీ చేయుట కొరకు కొరకై వచ్చే సమావేశాల్లో ప్రశ్నిస్తానని తెలిపారు. భర్తీ చేయుట కొరకు పాఠశాలలో స్కావెంజర్ కొరతవలన ఉపాధ్యాయ ఇబ్బందులు పడుతున్న సంగతి తన దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. అంతకు ముందు తొలిమెట్టు కార్యక్రమంపై ఉపాధ్యాయుల అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఎండిఓ శ్రీనివాసరావు, మండల విద్యాశాఖ అధికారి శాంసన్, నోడల్అధికారి శ్రీనివాసరావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు,



నరసింహారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పామాయిల్ రైతులను ఇబ్బంది పెడుతున్న చీడపీడలు

## రిటైర్డ్ శాస్త్రవేత్త డాక్టర్ బీఎన్ రావు, ఖమ్మం ఉద్యాన అధికారి గుడిమళ్ల సందీప్ కుమార్



**ఖమ్మం, నవంబర్ 17, కెరటం న్యూస్**

ఇటీవల హైదరాబాద్ లో పామాయిల్ రైతులు పామాయిల్ తోటల్లో వివిధ రకాల చీడ పీడలు బాగా ఇబ్బంది పడుతున్నాయని వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి కి ఫిర్యాదు చేశారు.. వెంటనే స్పందించిన వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి మరియు ఉద్యాన శాఖ కమీషనర్ నలుగురు అధికారులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ బృందం లో రిటైర్డ్ శాస్త్రవేత్త డాక్టర్ బీఎన్ రావు, ఖమ్మం ఉద్యాన అధికారి గుడిమళ్ల సందీప్ కుమార్, కొత్తగూడెం ఉద్యాన అధికారి కె. కిరణ్ కుమార్, రిటైర్డ్ ఆయిల్ ఫెడ్ అధికారి రాజశేఖర్ రెడ్డి ఉన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో ఉన్న ముదురు పామాయిల్ తోటలను పరిశీలించి గ్యానోడర్మా తెగులు మరియు సర్పిలాకార తెల్లదోమ ఉధ్రుతి నీ పరిశీలించి వాటి వలన రైతులకు జరుగుతున్న నష్టాన్ని అంచనా వేసి, నివేదిక ఇవ్వనున్నారు.. గురువారం ఈ బృందం భద్రాద్రి జిల్లా దమ్మపేట, అశ్వారావుపేట మండలాల్లో అశ్వారావుపేట, అచ్యుతాపురం, మల్కారం గ్రామాలలో ఉన్న పామాయిల్ తోటలను పరిశీలించారు.. తర్వాత అశ్వారావుపేట మండలం నారంవారి గూడెం లోని పామాయిల్ నర్సరీని పరిశీలించారు.. శుక్రవారం ఖమ్మం జిల్లాలో ఈ బృందం వివిధ తోటలను పరిశీలించనుంది... వీరి వెంట దమ్మపేట ఉద్యాన అధికారి కె.సందీప్, రైతులు పూర్ణ చంద్రారెడ్డి, కాసాని చంద్రమోహన్, గుత్తా వాసుదేవరావు, గుత్తా నరేందర్, ఆయిల్ ఫెడ్ అధికారులు బాలకృష్ణ, సతీష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు-

# బీసీ భవన్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

## జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్



**ఖమ్మం కలెక్టరేట్, నవంబర్ 17: కెరటంన్యూస్**

బిసి భవన్ నిర్మాణ పనుల్లో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్ ఎన్టీఆర్ సర్కిల్, బైపాస్ రోడ్ లో నిర్మిస్తున్న బిసి భవన్ నిర్మాణ పురోగతిని క్షేత్ర స్థాయిలో సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ తో కలిసి పరిశీలించారు. రూ. 2 కోట్ల వ్యయ అంచనాలతో నిర్మిస్తున్న భవనం స్లాబ్ లెవల్ కి చేరుకున్నట్లు, పనుల్లో వేగం పెంచాలని ఆయన అన్నారు. అనంతరం బిసి స్టడీ సర్కిల్ లో ఉద్యోగార్థులకు ఇస్తున్న శిక్షణా తరగతులను కలెక్టర్ పరిశీలించారు. ఉద్యోగార్థులతో వారు ఏ సంవత్సరం డిగ్రీ పూర్తి చేసింది, కోచింగ్ ఎలా ఉంది అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిసి స్టడీ సర్కిల్ ద్వారా 90 మంది నిరుద్యోగ యువతీయువకులకు గ్రూప్-మూడు, నాల్గవ ఉద్యోగాలకు కోచింగ్ ఇస్తున్నట్లు తెలిపారు. క్లాసెస్ అన్ని హాజరు కావాలని, వీక్లి పరీక్షలు తప్పక వ్రాయాలని అన్నారు. చదివిన వాటిని ఏకీకృతం చేసి, సవరించుకుంటే జ్ఞాపకం వుంటాయని, ఉన్నదాంట్లోనే ఉత్తమ ప్రదర్శన చేయాలని అన్నారు. అసలు పరీక్షల లాగా మాక్ పరీక్షలు కూడా క్రమశిక్షణ, అంతే ప్రాముఖ్యత నిచ్చి వ్రాయాలని, అప్పుడే విజయం సులువవుతుందని ఆయన తెలిపారు. ఎస్సై, పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ఈవెంట్స్ పై శిక్షణ ఇస్తున్నట్లు ఆయన అన్నారు. కలెక్టర్ తనిఖీల సందర్భంగా జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జ్యోతి, పీఆర్ ఇఇ కెవికె. శ్రీనివాస్, బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత, అధికారులు, తదితరులు ఉన్నారు.

# న్యాపరమైన వృత్తి ధర్మాన్ని నిర్వర్తించాలి

## యువతకు స్ఫూర్తినిచ్చిన జిల్లా జడ్జి డా.టి శ్రీనివాసరావు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా జడ్జి డా టి శ్రీనివాసరావు తో "పే బ్యాక్ టు సొసైటీ" సభ్యులు" శ్రీ లక్ష్మీ మాధవ హాస్పిటల్ ( న్యూరో , చెస్ట్ అండ్ జనరల్ ) డా వరికూటి సుబ్బారావు ఖమ్మం వారి ఆర్థిక సహాయంతో గ్లోబల్ ఇనిస్టిట్యూట్ ద్వారా గ్రౌండ్ లో కోచింగ్ తీసుకొనే నిరుద్యోగ యువతకు పోలీస్ - ఎస్సై ఉద్యోగాలు రాత పరీక్ష క్వాలిఫై అయి ఫిజికల్ టెస్ట్ కు తయారయ్యే వారికి సుమారుగా 100 మందికి స్పోర్ట్స్ టీ షర్ట్ లను పంపిణీ చేయడం జరిగినది . అనంతరం ఈ కార్యక్రమమంలో యువతనుద్దేచించి ముఖ్య అతిథి జడ్జి డా టి శ్రీనివాసరావు మాట్లాడుతూ... తను విద్యార్థి దశలో విద్య మీద కేంద్రీకరిస్తూ ఉద్యోగం సాధించిన తరువాత నిజాయితితో తోటి వారికి సహాయం చేస్తూ, న్యాపరమైన వృత్తి ధర్మాన్ని నిర్వర్తించాలని యువతకు పిలుపునిస్తూ , తనబాల్యం నుండి అనుభవించిన కష్టాలనుండి తను కలలుకన్న జిల్లా జడ్జి పదవిని సాధించిన క్రమాన్ని సామెతలతో సహా స్త్రీ, పురుషుల ఉద్యోగార్థులలో స్ఫూర్తి నింపినారు. మీరు ఆత్మవిశ్వాసాన్ని నమ్ముకుని శక్తివంచన లేకుండా ఏ పని చేసినా ఆటోమేటిక్గా ఉన్నత స్థాయికి వెళ్తారని, నలుగురి మార్గదర్శకంగా నిలబడి ఒక యామినేషన్, గోల్డ్ తో, పట్టుదలతో కష్టపడి మీరందరూ ప్రభుత్వ జాబ్లను సంపాదించి ఉన్నత శిఖరలకు ఎదిగి పలు సేవా కార్యక్రమాలను చేయాలని సూచించారు. వీరు 300 మంది తో పాటు కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ సీనియర్ జడ్జి జవేద్ పాషా, సీనియర్ అడ్వొకేట్ లక్ష్మీనారాయణ, డోన్ వాన్ దుర్గ కోర్ట్ సూపరింటెండ్ మధు అండ్ గ్లోబల్ ఇనిస్టిట్యూట్ అండ్ పే బ్యాక్ టు సొసైటీ తరపున గ్రౌండ్ ఈవెంట్స్ వి మోహన్ అండ్ త్రినాద్, అడ్వకేట్ పల్లా రాజశేఖర్," సొసైటీ స్థాపకులు జంగం. లక్ష్మణ్ రావు, సభ్యులు చి హెచ్ కనకయ్య, నాగులపాటి శంకర్, జమ్మి జైపాల్ విజయకుమార్, కుమ్మరిపోశెట్టి, పి శ్రీనివాసరావు (వాసు), పప్పుల వేణుగోపాల్, బి.మోహన్ రావు, జి సాయిబాబు, టి రామారావు, సి హెచ్ విజయ్, పప్పుల సుధాకర్, ఎస్ మిల్కిరాజ్, జి రాజు, ఇనిస్పిరెంట్స్ సృజన, ఐశ్వర్య, సాకేత్, లక్ష్మీ, హిమామ్, గౌతమ్, సుకన్య, అంజలి, పాల్గొన్నారు

# పెన్షన్ వెంటనే విడుదల చేయాలని వినతి పత్రం



**ఖమ్మం, నవంబర్ 17, కెరటం న్యూస్**

పేద ప్రజలకు ఆర్థికంగా అండగా వుండే వృద్ధాప్య, వితంతువు పెన్షన్ లు గత మూడు నెలలుగా రావడం లేదు అని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఖమ్మం డిప్యూటీ కమీషనర్ మల్లేశ్వరి కు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ గత 3 నెలలుగా పెన్షన్ లు రాకపోవడంతో పేద ప్రజలు తీవ్రం ఇబ్బందులకు గురవుతున్నారు ఆందోళన వ్యక్తం చేశారు. వారికి నెలకు ఆహారం, మందులకు వచ్చిన పెన్షన్ లు చాలా అవసరం అని ఆయన పేర్కొన్నారు. చాలా సందర్భాల్లో గడిచిన నెలలకు సంబంధించి పెన్షన్ లు ఇవ్వకుండా కేవలం ఒక నెల పెన్షన్ బ్యాంకులో వేసి పాత బకాయిలను బ్యాంకులో ప్రభుత్వం జమ చేయడం లేదు అని విమర్శించారు. అలాగే 57 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ లు ఇస్తామని కేసీఆర్ హామీ ఏమైంది అని ప్రశ్నించారు. అర్హత వున్నవారికి నూతనంగా పెన్షన్ లు ఇవ్వకుండా సాంకేతిక కారణాల పేరుతో పెన్షన్ లు రద్దు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే అర్హత వున్నవారికి నూతన పెన్షన్ లు వెంటనే ఇవ్వాలని, పాత బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వై విక్రమ్, యర్రా శ్రీనివాసరావు, ఎంఎ జబ్బార్, బోడపట్ల సుదర్శన్, కాంపాటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# మున్నూరు కాపు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర యూత్ విభాగం ఎన్నిక



చర్ల, నవంబర్ 15, కెరటం న్యూస్

చర్ల మండలం మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు విస్సా నాగభూషణం ఆధ్వర్యంలో గురువారం యూత్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నిక కాబడిన యూత్ కమిటి సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నూతన యూత్ కమిటీ వివరాలనూ తెలియజేశారు. అధ్యక్షులు ముత్యాల చరణ్ తేజ, ఉపాధ్యక్షులు కూసం దుర్గాప్రసాద్, ఇందల శ్రీనివాస్, పరిటాల సంతోష్ కుమార్, జనరల్ సెక్రెటరీ ఆవుల శివ ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ గద్దెన బోయిన ఆంజనేయులు, సెక్రెటరీ బైరెడ్డి జగదీష్ బాబు, జవ్వాది హేమంత్ నాయుడు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కర్నాటి ప్రసాద్, పసుపులేటి సంజయ్, కోశాధికారి అలవాల మహేష్ కుమార్, కార్యవర్గ సభ్యులు కొత్ర సంతోష్ కుమార్, మరియు కడెం లోహిత్ నాయుడు, గౌర రవీంద్రబాబు, మరియు అడబాల వెంకట సూర్యనారాయణ, లను ఎన్నుకోవడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిట్రగుంట క్రాంతి కుమార్, పటేల్ వెంకటేశ్వరరావు, జవ్వాది మురళీకృష్ణ, లంక వెంకట్, పంజా రాజు, ముత్యాల చరణ్ తేజ, అలవాల మహేష్ కుమార్, బైరెడ్డి జగదీష్ బాబు,పాల్గొనడం జరిగింది..

# మహాసభలను జయప్రదం చేయండి

ఖమ్మం, కెరటం న్యూస్





స్థానిక మంచి కంటి నగర్ భవనం నందు డోనువాన్ నాగరాజు, ఎన్ పి ఆర్ డి ఖమ్మం జిల్లా అధ్యక్షులు అధ్యక్షతన సదస్సు జరిగినది. ఈ సందర్భంగా ఎన్.పి.ఆర్.డి జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ వికలాంగుల సమస్యలపై ఉద్యమాలు చేసి విజయాలు సాధించిన సంఘం ఎన్ పి ఆర్ డి అని అన్నారు. గడిచిన 12 ఏళ్ల కాలంలో జిల్లావ్యాప్తంగా వికలాంగుల సమస్యలపై పరిష్కారం కోసం ఉద్యమాలు చేసింది అని అన్నారు. ఎన్ పి ఆర్ డి జిల్లా అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ వికలాంగులు వినియోగించే పరికరాలపై జిఎస్టి విధించిన విధించిన ఏకైక ప్రభుత్వం బిజెపి అని అన్నారు. 2015లో నరేంద్ర మోడీ ఆర్భాటంగా మన్‌కి బాత్ ప్రోగ్రాంలో వికలాంగులు దివ్యాంగులు నామకరణ చేసి చేతులు దులుపుకున్నారు. కేంద్ర ప్రభుత్వాలు కూడా దివ్యాంగులను చిన్నచూపు చూడడం జరుగుతుంది. అంతేగాక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్లు నెల నెల ఇవ్వడం లేదు. ప్రతి నెల సక్రమంగా ఇవ్వడం లేదు అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.పి.ఆర్.డి. జిల్లా నాయకులు సిరికొండ ఉపేందర్, కనకాంబరం, కృష్ణయ్య, యాకోబ్, జగదీష్, అరుణ్ కుమార్, శ్రీను, సుభద్ర, లక్ష్మీదేవి, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# పూర్తిస్థాయిలో జరగని పోడుభూముల సర్వే

## ఎ.ఎ.ఆర్తీ.ఎమ్ చైర్మన్ మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబురావు

భద్రాచలం కెరటం న్యూస్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని సర్వే చేస్తున్నారు. ఈ సర్వేలో ఆదివాసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో పోడు కేంద్రాల్లో పూర్తిస్థాయిలో సర్వే జరుగుతున్న కొన్ని పోడు భూమి కేంద్రాల్లో సర్వే చేయడం లేదని, వాటికి కూడా సర్వే నిర్వహించాలని ఎ.ఎ.ఆర్తీ.ఎమ్ చైర్మన్ మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబురావు అన్నారు. ఏ.ఏ.ఆర్.ఎం జాతీయ చైర్మన్ మాజీ ఎంపీ మీడియం బాబురావు మాట్లాడుతూ ఈ జిల్లాలో సర్వే పోడు భూమి కేంద్రాలలో పూర్తిస్థాయిలో జరగడం లేదని, పోడు భూమి సర్వే నామ మాత్రంగానే జరుగుతుందని.. ఈ సర్వేను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కావాలనే సర్వేని పూర్తిస్థాయిలో చేయడం లేదని విమర్శించారు. అశ్వరావుపేట నియోజకవర్గంలో ఉన్నటువంటి ములకలపల్లి మండలంలో మాదారం, పాలవాగు, కొత్తూరు, మామిళ్లగూడెం, ఒడ్డు రామవరం గ్రామాలలో ఉన్నటువంటి కేంద్రాలలో పోడు సాగుదారులు సాగులో ఉన్నప్పటికీ ఫారెస్ట్ అధికారులు కావాలని సర్వే చేయడం లేదు. అలాగే అశ్వరావుపేట మండలంలో ఉన్న ఆసుపాక, బండారు గుంపు అశ్వరావుపేట ఫారెస్ట్ రేంజ్ లో ఉన్న పోడు కేంద్రాలలో కూడా సర్వే చేయడం లేదు ఒక ప్రక్క రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 25వ తారీకు లోపు సర్వే పూర్తి చేయాలనేసి అన్నప్పటికీ ఫారెస్ట్ అధికారులు సర్వేలు చేయడం లేదు. పోడు సాగుదారులు భూమికి పట్టాలు ఇవ్వాలని దరఖాస్తులు చేసుకున్నప్పటికీ రసీదులు కూడా ఉన్నవి అయినా ఫారెస్ట్



అధికారులు సర్వే చేయడం లేదు అశ్వరావుపేట, ములకలపల్లి మండలాల్లో సర్వే చేయని పోడు భూములు 614 ఎకరాలు, దరఖాస్తు దారులు 230 మంది ఉన్నారు. ఈ కేంద్రాలలో పూర్తిస్థాయిలో సర్వే జరిపించి తక్షణమే అటవీ హక్కుల పట్టాలు ఇవ్వనిచో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఐటీడీఏ ఏవో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఏవో మాట్లాడుతూ వెంటనే ఐటీడీఏ పీవో కి, అలాగే ఫారెస్ట్ అధికారులతో మాట్లాడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి సరియం కోటేశ్వరరావు, జిల్లా నాయకులు గౌరీ నాగేశ్వరరావు సోయం జోగారావు మడకం సతీష్, గోపాలరావు శ్రావణ్, రావు తదితర నాయకులు, గిరిజనులు తదితరులుపాల్గొన్నారు.

## దారిమధ్యలో మద్యం దుకాణాలు..

# శృతిమించుతున్న మందుబాబుల ఆగడాలు

## మద్యం దుకాణాలు ఎత్తివేయకుంటే ఆందోళన తప్పదు..పీడీఎస్‌యూ




చర్ల, కెరటం న్యూస్

చర్ల మండల పరిధిలో గల విద్యార్థినిలపై మహిళలపై జరిగే ఆరాచికాలకు కారణం అధికారుల నిర్లక్ష్యంమె అంటూ బస్టాండ్ ఎదురుగా ఉన్న కళాశాల దారిలో మద్యం దుకాణం ఉండడం దుర్మార్గం అని పీడీఎస్‌యూ చర్ల మండల కార్యదర్శి ముసలి సతీష్ అన్నారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ మద్యం దుకాణాలు ఉన్న ఈ మార్గంలో గిరిజన పీఎంహెచ్ డిగ్రీ హాస్టల్ విద్యార్థినిపై గత రెండు రోజుల క్రితం ఇద్దరు వ్యక్తులు తాగి ఇష్టాను సారంగా ప్రవర్తించారనీ హాస్టల్, అలాగే టెంపుల్స్ కు వెళ్లే దారిలో మద్యం దుకాణాలు ఉండడం వలన విద్యార్థినీలు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అయన మండిపడ్డారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న విద్యార్థిని విద్యార్థులు ఇట్టి విషయంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మద్యం దుకాణం ముందు కూర్చొని కళాశాల రూటులో ఉన్న మద్యం దుకాణాన్ని ఎత్తి వెయ్యాలని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో రాస్తారోకో పెద్ద ఎత్తున నిర్వహించారు. గత సంవత్సరం కాలం నుండి దీనిపై ఆందోళనలు ధర్నాలు రాస్తారోకోలు జరుగుతూనే ఉన్నపటికీ దీనిపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అని ఆయన అధికారులను సూటిగా ప్రశ్నించారు. సంవత్సరం క్రితం ఉన్న తహసీల్దార్ హామీ ఇచ్చారని చర్యలు తీసుకుంటాం అని చెప్పారని కానీ తూ..తూ మంత్రం గా ఓరిగడ్డి మంటావోలే ఇంతవరకు దానిగురించి పట్టించుకున్న నాథుడే కనిపించడం లేదు అని సతీష్ హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తు పట్ల బాధ్యత చూపాలని ఇప్పుడు ఉన్న తహసీల్దార్ ఐనా దీనికిపై దృష్టి సాధించి ప్రభుత్వ జూనియర్ కళాశాల దారిలో ఉన్న మద్యం దుకాణంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ గా డిమాండ్ చేస్తున్నాం అని, లేని ఎడల మండల వ్యాప్తంగా ఉన్న విద్యార్థినీ విద్యార్థులనూ ఐక్యం చేసి పెద్ద ఎత్తున రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సతీష్, సాగరిక, శిరీష, శాంతి, టీచర్లు, పాల్గొన్నారు.

# ఘనంగా జన్ జాతీయ వేడుకలు




భద్రాచలం, కెరటం న్యూస్

జన్ జాతీయ గౌరవ దివస్ దినోత్సవం సందర్భంగా భద్రాచలంలోని స్వాతంత్ర సమరయోధులు మరియు పద్మశ్రీ అవార్డు గ్రహీతలకు సన్మానం తో పాటు వారం రోజులు పాటు ప్రతి ఆశ్రమం పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని గిరిజన సంక్షేమ శాఖ డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి అన్నారు. గురువారం నాడు జన్ జాతీయ గౌరవ దివస్ దినోత్సవ సందర్భంగా భద్రాచలంలోని ఆశ్రమ గిరిజన సంక్షేమ శాఖ బాలికల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో అమరులైన చిత్రపటాలకు పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం ఆమె మాట్లాడుతూ బిర్సా ముండా చిన్న వయసులో ఉద్యమం చేపట్టారని ఆదివాసీలకు ఒక దాటిపై నిలవడానికి కృషిచేసిన మహోన్నత వ్యక్తి అని ఆమె అన్నారు. భారత స్వాతంత్ర ఉద్యమ చరిత్రలో నిలిచిపోయారని ఆదివాసుల సంక్షేమానికి పోరాడిన మహా వ్యక్తి అని అన్నారు. ఆదివాసుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో రకాల సంక్షేమ పథకాలు విడుదల చేయడం జరిగిందని దానిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుంటూ ఆదివాసీల ఆచార వ్యవహారాలు మర్చిపోకుండా భద్రాచలంలోని ఐటిడిఏ ప్రాంగణంలో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏటి డి ఓ నరసింహారావు ట్రైబల్ మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి మరియు పాఠశాలకు సంబంధించిన ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా న్యాక్ శిక్షణ పూర్తి



ఖమ్మం, కెరటం న్యూస్

నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (న్యాక్) ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని న్యాక్ శిక్షణా కేంద్రంలో 15 రోజుల శిక్షణ కార్యక్రమం ను విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. సుతారి మెస్త్రి మరియు పెయింటింగ్ లలో పదిహేను రోజులపాటు శిక్షణ ను ఇచ్చారు. చివరి రోజు సందర్భంగా అందరూ కలసి వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా న్యాక్ శిక్షకులను ఘనంగా శాలువాలతో ఈ కార్యక్రమంలో న్యాక్ ట్రైనర్ లు వెంకట్రావు, సుధాకర్, మరియు శిక్షణ పొందినవారు షేక్ చాంద్ పాషా, జక్కుల వెంకటరమణ, కె.రమేష్, బి.లాలు, యండి.అహ్మద్ ఖాన్, అబ్దుల్ ఖరీమ్, అసద్ ఖాన్, వీరబాబు, గుగులోత్ విజయ్, ఎల్లయ్య, బెనర్జి, షేక్.రహీమ్, షేక్ సర్వర్ పాషా, కొమ్ము సాగర్, పూర్ణ చందర్ రావు, కొమ్ము రాంబాబు, జె.హరిలాల్, ముస్తఫా, రహీమ్, షేక్ నస్రీన్, షేక్ రజియా, మక్సుద్ అలీ, పర్వీణున్నిసా బేగం, షేక్ మీరా, షేక్ రిహాన్, షేక్ షానహాజ్, జె.జ్యోతి, మౌనిక, షేక్ షాకీరా తదితరులు పాల్గొన్నారు.

# వనభోజనాలకు రండి

## ప్రముఖులకు టీఎన్జీఓస్ అధ్యక్షులు అఫ్జల్‌హసన్ ఆహ్వానం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

టీఎన్జీఓస్ జిల్లా అధ్యక్షులు షేక్.అఫ్జల్ హాసన్ ఆధ్వర్యంలో ది 20-11-2022 ఆదివారం జరగబోవు టీఎన్జీవోస్ కార్తీక వనభోజన కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధులను, జిల్లా అధికారులను, ప్రతి ఒక్క ఉద్యోగిని వ్యక్తిగతంగా ఆహ్వానించుటలో భాగంగా గురువారం ఖమ్మం నగర మేయర్ పునుకోలు నీరజ, సూడా ఛైర్మెన్ బచ్చు విజయకుమార్‌ని, కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయ సిబ్బంది, జడ్పీ సీఈఓ వి. అప్పారావు, పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.రవీందర్ కార్యదర్శి రాజేష్ వారిని ఆహ్వానించడం మరియు పంచాయతీరాజ్ డీఈఈ, డీఎంహెచ్ఓ డా. మాలతి మరియు లోకల్ ఫండ్ ఆడిట్ అధికారి, జిల్లా టూరిజం, అధికారి సుమన్ చక్రవర్తి జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి శ్రీరామ్, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి మంజువాణి, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు కిరణ్, సిటీ లైబ్రరీ ఛైర్మెన్ అశ్రిఫ్, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ అధ్యక్షులు కిరణ్ .మల్లేశం , అధికారులు మార్కెట్ కమిటీ ఉద్యోగులను, మరియు ఖమ్మం జిల్లా పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను మరియు అన్ని కార్యాలయాల ఉద్యోగులం దరినీ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్.కె అఫ్జల్ హసన్ మరియు కార్యదర్శి ఆర్ వీ ఎస్ సాగర్, రాష్ట్ర ఆర్గనైసింగ్ సెక్రెటరీ నందగిరి శ్రీను జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చుంచు వీరనారాయణ ,జిల్లా కోశాధికారి భాగం పవన్ ,జిల్లా ఉపాధ్యక్షుడు దారావత్ భాస్కర్, ఉపాధ్యక్షుడు రవి, ఖమ్మం నగర అధ్యక్షులు నాగుల్ మీరా, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శాబాసు జ్యోతి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ జ్యోతి మల్లీశ్వరి, వైరా అధ్యక్షులు స్వప్న మెడికల్ ఫోరమ్ అధ్యక్షులు పిరంగి శ్రీను, పాల్, ప్రసాద్ ,పురుషోత్తం రెడ్డి, బుద్ధ రామకృష్ణ, డ్రైవర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హకీమ్, మైనార్టీ ఉద్యోగుల అధ్యక్షులు రజబ్ అలీ మార్కెట్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు టి.కిరణ్, ఆర్. మల్లేశం తదితరులు పాల్గొన్నారు.






## గ్రంథాలయ

# వారోత్సవాలు అదుర్స్



**ఖమ్మం నవంబర్ 17 (కెరటం న్యూస్)**

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాల మేరకు గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని గురువారం ఖమ్మం సిటీ సెంట్రల్ లైబ్రరీ నందు ఛైర్మన్ మహమ్మద్ అశ్రిఫ్ ఆధ్వర్యంలో ఖమ్మంలోని వివిధ పాఠశాలల్లో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న 420 విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం సుడా ఛైర్మన్ బచ్చు విజయ్ కుమార్, టీఎన్జీఎస్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ హసన్, మంత్రి పి.ఏ చిరుమామిళ్ల రవి కిరణ్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు, ఐటీ శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు సహకారంతో విద్యార్థులందరికీ పెద్దపీట వేస్తుంది, ఖమ్మంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కృషితో ఏర్పాటు చేసిన ఐటీ హబ్ లో వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాయి,విద్యార్థులకు ప్రోత్సహించే విధంగా విద్య వంటి అంశం పై పలు రకాల కార్యక్రమాలను విద్యార్థుల భవిష్యత్తుకు కావాల్సిన కార్యక్రమాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నది అని అన్నారు, గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని ఖమ్మం సిటీ సెంట్రల్ లైబ్రరీ ఛైర్మన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఏర్పాటుచేసిన వ్యాసరచన వంటి మంచి కార్యక్రమాలకు అభినందించారు. అనంతరం ముఖ్య అతిథులందరికీ ఖమ్మం సిటీ సెంట్రల్ లైబ్రరీ ఛైర్మన్ శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ మహిళ అధ్యక్షురాలు జ్యోతి, నగరపాలక సంస్థ సీనియర్ అసిస్టెంట్ సుధాకర్, సీనియర్ నాయకులు నజుముద్దీన్, టిఆర్ఎస్ విద్యార్థి సంఘం నాయకులు షేక్ బాజీ బాబా,అల్ సాద్, మరియు నాయకులు సద్దాం, షారుక్, మోసిన్, ముద్దసీర్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగం సాధించేంత వరకూ

# విశ్రమించకండి..జిల్లా జడ్జి

## సామాజిక సేవలో ఖమ్మంలోని శ్రీలక్ష్మీ మాధవ హాస్పిటల్ ముందడుగు




**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

పట్టుదలతో చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించి అనుకున్న లక్ష్యాన్ని ముద్దాడే వరకూ విశ్రమించకూడదని జిల్లా జడ్జి డా.టి.శ్రీనివాసరావు అన్నారు. లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా జడ్జి డా టి శ్రీనివాసరావు తో శ్రీలక్ష్మీ మాధవ హాస్పిటల్ చెస్ట్, డయాబెటాలజిస్ట్, జనరల్ వైద్యనిపుణులు డా. వరికూటి సుబ్బారావు, ఆయన సతీమణి ప్రముఖ న్యూరో సర్జన్ డా. విమల అంబటి దంపతుల ఆర్థిక సహాయంతో గ్లోబల్ ఇనిస్టిట్యూట్ ద్వారా గ్రౌండ్‌లో కోచింగ్ తీసుకొనే నిరుద్యోగ యువతకు పోలీస్ ఉద్యోగాలు రాత పరీక్ష క్వాలిఫై అయి ఫిజికల్ టెస్ట్‌కు తయారయ్యే వారికి సుమారుగా 100 మందికి స్పోర్ట్స్ టీ షర్ట్ లను పంపిణీ చేయడం జరిగినది. అనంతరం ఈ కార్యక్రమమంలో యువతనుద్దేచించి ముఖ్య అతిథి జడ్జి డా టి శ్రీనివాసరావు మాట్లాడుతూ తను విద్యార్థి దశలో విద్య మీద కేంద్రీకరిస్తూ ఉద్యోగం సాధించిన తరువాత నిజాయితితో తోటి వారికి సహాయం చేస్తూ, న్యాపరమైన వృత్తి ధర్మాన్ని నిర్వర్తించాలని యువతకు పిలుపునిస్తూ, తనబాల్యం నుండి అనుభవించిన కష్టాలనుండి తను కలలుకన్న జిల్లా జడ్జి పదవిని సాధించిన క్రమాన్ని సామెతలతో సహా స్త్రీ , పురుషుల ఉద్యోగార్థులలో స్ఫూర్తి నింపినారు . మీరు ఆత్మవిశ్వాసాన్ని నమ్ముకుని శక్తివంచన లేకుండా ఏ పని చేసినా ఆటోమేటిక్గా ఉన్నత స్థాయికి వెళ్తారని, నలుగురి మార్గదర్శకంగా నిలబడి ఒక యామినేషన్, గోల్డ్ తో, పట్టుదలతో కష్టపడి మీరందరూ ప్రభుత్వ జాబ్లను సంపాదించి ఉన్నత శిఖరలకు ఎదిగి పలు సేవా కార్యక్రమాలను చేయాలని సూచించారు. వీరు 300 మంది తో పాటు కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ సీనియర్ జడ్జి జవేద్ పాషా, సీనియర్ అడ్వొకేట్ లక్ష్మీనారాయణ, డోన్ వాన్ దుర్గ కోర్ట్ సూపరింటెండ్ మధు, గ్లోబల్ ఇనిస్టిట్యూట్ పే బ్యాక్ టు సొసైటీ తరపున గ్రౌండ్ ఈవెంట్స్ వి మోహన్ త్రినాద్, "సొసైటీ స్థాపకులు జంగం. లక్ష్మణ్ రావు, సభ్యులు చి హెచ్ కనకయ్య, నాగులపాటి శంకర్, అడ్వకేట్ పల్లా రాజశేఖర్, జమ్మి జైపాల్ విజయ కుమార్, కుమ్మరి పోశెట్టి, పి శ్రీనివాసరావు(వాసు), పప్పుల వేణుగోపాల్, బి.మోహన్ రావు, జి సాయిబాబు, టిరామారావు, సి హెచ్ విజయ్, పప్పుల సుధాకర్, ఎస్ మిల్కిరాజ్, జి రాజు, ఇనిస్పిరెంట్స్ సృజన, ఐశ్వర్య, సాకేత్, లక్ష్మీ, హిమామ్, గౌతమ్, సుకన్య, అంజలి, పాల్గొన్నారు.





## ఖమ్మం మార్కెట్

# ప్రతిష్టను దిగజార్చొద్దు

### చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష, కార్యదర్శులు చిన్ని కృష్ణారావు, మెంతుల శ్రీశైలం







**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం మార్కెట్ లో మోసం అనేదే లేదని, రైతులకు కచ్చితంగా న్యాయం చేస్తున్నామని, వ్యాపారులందరు రైతుల పక్షాన నిలుస్తున్నారని ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చిన్నిక్రిష్ణారావు అన్నారు. గురువారం ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి మెంతుల శ్రీశైలం, దిగుమతిశాఖ అధ్యక్షుడు దిరిశాల వెంకటేశ్వరరావు తో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొంత మంది ఛాంబర్ ఆఫ్ కామర్స్ లో పోటీ చేసి ఓటమి చెందిన వారు ఖమ్మం వ్యవసాయ మార్కెట్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. ఖమ్మం మార్కెట్ కు ఎంతో మంచి పేరు ఉందని, ఆ పేరును చెడగొట్టడానికి మార్కెట్ లో తప్పుడు ప్రచారాలు చేస్తూ వ్యాపారులను బద్నాం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. దిగుమతిశాఖ ఎన్నికలలో జనరల్ సెక్రటరీగా పోటీ చేసి మూడవ స్థానానికి పరిమితమైన యర్రా అప్పారావు ఓటమిని జీర్ణించుకోలేక అనేక ఎత్తుగడలకు, తప్పుడు ప్రచారాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కు తెలంగాణ రాష్ట్రం లోనే రెండో స్థానం ఉందన్నారు. కొద్ది రోజుల క్రితం మార్కెట్ ఆధాయం విషయంలో రాష్ట్రంలోనే రెండవ స్థానం సాధించిందన్నారు. అలాంటి మంచి పేరు ఉన్న మార్కెట్ పై యర్రా అప్పారావు, ఆయనతో కలిసి ఉండే సభ్యులు ఆసత్య ఆరోపణలు చేయడమే కాకుండా తోటి వ్యాపారులపై ఆసభ్య పదజాలం వాడటాన్ని ఖండిస్తున్నామని అన్నారు. ఓటమి చెందిన నాటి నుంచి సోషల్ మీడియాలో నేరుగా వ్యాపారులకు పోన్లు చేసి అసభ్య పదజాలం ఉపయోగిస్తూ తిట్టడం జరుగుతుం దన్నారు. చివరి వర్తక సంఘాన్ని తప్పుడు ప్రకటనలతో బద్నాం చేసే కుట్రలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. యర్రా సోదరులతో పాటు వారి వెనక ఉండి నడిపించే వారిపై త్వరలోనే చర్యలు తీసుకుంటా మన్నారు. స్వేచ్ఛగా వ్యాపారాలు చేసుకోనీ య్యకుండా అనేక రకాలుగా ఆరోపణలు చేస్తూ వారిపై కూలంకుశంగా చర్చించి తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. మిర్చి ఖరీదుదారులు ఆర్డీ రూపంలో పంటను తరలిస్తున్నారని చేసిన ఆరోపణలు ఏమాత్రం వాస్తవం లేదన్నారు. అలాంటిది ఏమైనా జరిగితే మార్కట్ కమిటీ, సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం ఉపాధ్యక్షుడు సోమ నరేష్, సహాయ కార్యదర్శి మన్నెం క్రిష్ణ, కోశాధికారి తల్లాడ రమేష్, దిగుమతి శాఖ ప్రధాన కార్యదర్శి ముత్యం ఉప్పలరావు, మిర్చిశాఖ అధ్యక్షుడు మాటేటి నాగేశ్వరరావు, తదితరులు హాజరైయ్యారు.

## చిన్నారులను

# ఆశీర్వదించిన మల్లు నందిని



**ముదిగొండ, కెరటం న్యూస్**

మధిర నియోజక వర్గం ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు గంట కృష్ణ కూతురు షైనీ పుష్పాలంకరణ కుమారుడు నవదీప్ కు పంచ కట్టు వేడుక కు హాజరై చిరంజీవులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర శాసనసభ పక్ష నేత మధిర శాసన సభ్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు, మాజీ జెడ్పిటిసి బుల్లెట్ బాబు బీసీ సెల్ అధ్యక్షులు పల్లిపాటి కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి పందిరి అంజయ్య, కిసాన్ సెల్ అధ్యక్షులు వల్లూరి భద్రారెడ్డి, మొదటి జోన్ ఇంచార్జిలు మల్లెల అజయ్ కందిమల్ల వీరబాబు, సేవాదళ్ అధ్యక్షుడు జెట్టి వినోద్, మండల కాంగ్రెస్ నాయకులు గుడిపూడి బుచ్చి రామయ్య, అజ్గర్ గారు ఇలవల పుల్లరెడ్డి, తాళ్ల నాగయ్య, గుణగంటి సత్యం, ఆనందరావు, శంబయ్య, కుంచపు లింగయ్య, వెంకటాపురం గ్రామ శాఖ అధ్యక్షులు కందుల బాలచందర్, గారుఉపాధ్యక్షులు గంట వెంకట్రావు, సేవాదళ్ అధ్యక్షులు చిర్ర శ్రీను, నాయకులు గంట శ్రీను, మండల కాంగ్రెస్ నాయకులు వెంకటాపురం గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వికలాంగుల పట్ల

# కేంద్ర ప్రభుత్వం చిన్న చూపు




**ముదిగొండ, కెరటం న్యూస్**

గురువారం స్థానిక మంచి కంటి నగర్ భవనంలో డోనువాన్ నాగరాజు, ఎన్‌పిఆర్‌డి ఖమ్మం జిల్లా అధ్యక్షులు అధ్యక్షతన సదస్సు జరిగినది. ఈ సందర్భంగా ఎన్.పి.ఆర్.డి జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ వికలాంగుల సమస్యలపై ఉద్యమాలు చేసి విజయాలు సాధించిన సంఘం ఎన్‌పిఆర్‌డి అని అన్నారు. గడిచిన 12 ఏళ్ల కాలంలో జిల్లావ్యాప్తంగా వికలాంగుల సమస్యలపై పరిష్కారం కోసం ఉద్యమాలు చేసింది అని అన్నారు. ఎన్ పి ఆర్ డి జిల్లా అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ వికలాం గులు వినియోగించే పరికరాలపై జిఎస్టి విధించిన విధించిన ఏకైక ప్రభుత్వం బిజెపి అని అన్నారు. 2015లో నరేంద్ర మోడీ ఆర్భాటంగా మన్‌కి బాత్ ప్రోగ్రాంలో వికలాంగులు దివ్యాంగులు నామకరణ చేసి చేతులు దులుపు కున్నారు. కేంద్ర ప్రభుత్వాలు కూడా దివ్యాంగులను చిన్నచూపు చూడడం జరుగుతుంది. అంతేగాక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్లు నెల నెల ఇవ్వడం లేదు. ప్రతి నెల సక్రమంగా ఇవ్వడం లేదు అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.పి.ఆర్.డి. జిల్లా నాయకులు సిరికొండ ఉపేందర్, కనకాంబరం, కృష్ణయ్య, యాకోబ్, జగదీష్, అరుణ్ కుమార్, శ్రీను, సుభద్ర, లక్ష్మీదేవి, లక్ష్మణ్, పాల్గొన్నారు.